నేటి దినపత్రిక
సూర్య
శుక్రవారం05
జనవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు



# సంక్షేమ ప్రభుత్వ ప్రచార బాధ్యత ప్రజలదే

## ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

## ఏఎస్ పేటలో పింఛను పెంపు

## ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే






**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలన చూస్తున్న ప్రజలందరూ జగనన్న సంక్షేమాన్ని కొనసాగించేలా, మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకునేలా సంక్షేమ ప్రభుత్వ ప్రచార బాధ్యత ప్రజలందరూ తీసుకోవాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు

గురువారం ఏఎస్ పేట ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ పింఛను కానుక పెంపు ఉత్సవాల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సభావేదిక వద్ద ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే తో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి పాలాభిషేకం నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక పింఛను తీసుకోవాలంటే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారో స్వయంగా చూసిన జగనన్న వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అర్హతే ప్రమాణికంగా సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా కులమతాలకు, పార్టీలకు అతీతంగా పించన్లు అందచేయడం జరిగిందని వివరించారు ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ పింఛను కానుక రూ.3వేలు అందచేస్తుండడంతో వారికి ఆర్థిక భరోసా లభిస్తోందని తెలిపారు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో విస్తృత పర్యటన చేసినప్పుడు పింఛను వల్ల లబ్దిపొందుతున్న వృద్దులను, దివ్యాంగులను చూడడం జరిగిందని, సామాజిక పింఛను వారిని ఏ విధంగా ఆదుకుంటుందో తెలుసుకున్నానమని తెలిపారుగత ప్రభుత్వం 25 లక్షల సామాజిక పింఛన్లు అందచేస్తుంటే ప్రస్తుత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో 66 లక్షల సామాజిక పింఛన్లు అందచేయడంజరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఆదాయ సవరణ నిర్ణయం ద్వారా ప్రతి పేదవానికి పింఛన్లు అర్హత సాధించి నేరుగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారుగతంలో ఒక నూతన పింఛను మంజూరు కావాలంటే పచ్చ జెండా పట్టుకుని తిరిగి వారినో, వాళ్ల ఏర్పాటు చేసిన కమిటి సభ్యులను ప్రసన్నం చేసుకుంటేనే పింఛను లభించేదని, ప్రతిపక్ష పార్టీ పింఛనను రాజకీయవస్తువుగా మార్చి పేదవాడి హక్కును దూరం చేసేలా దీనిని ప్రచార ఆయుధంగా మార్చివేసిందని, ముఖ్యమంత్రి జగనన్న ఈ పద్దతిని పూర్తిగా మార్చి పేదవాడికి పింఛను తమహక్కులా చేశారన్నారు

వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి నెల 1వ తేది పింఛను లబ్దిదారుల ఇంటికే వెళ్లి అందచేసేలా చూశారని, నాలుగు సంవత్సరాల అనంతరం ఈ పరిస్థితిని చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు వాలంటీర్ల వ్యవస్థపై ఆరోపణలు చేశారని, ఇలా ఆరోపణలు చేస్తూ వాలంటీర్ల వ్యవస్థను తీసివేసి పించనుదారులను ఇబ్బందులకు గురిచేయాలనే ఆలోచన చేస్తున్నారని పేర్కొన్నారువాలంటీర్ల వ్యవస్థ ప్రజలందరికి ఎంతో సేవలు అందచేస్తుందని, అలాంటి వ్యవస్థను ప్రజా సహకారం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనతో అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించారన్నారు. ఇలా ప్రజా మద్దతుతో సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రిపై ప్రతిపక్ష పార్టీలు ఎన్నికలు సమీపిస్తుండడంతో ఆరోపణలకు దిగుతున్నాయన్నారుగతంలో వారు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చని వారు, ప్రస్తుతం చెబుతున్నా హామిలను నెరవేరుస్తారా అని ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ చేస్తామన్నారని, ఉద్యోగాలు, నిరుద్యోగభృతి ఇలాంటివి చూస్తేనే వారు ప్రస్తుతం ఇస్తున్న హామిలు ఎంత మేరకు నెరవేరుస్తారో ప్రజలకే తెలుస్తుందన్నారు.జగనన్న తాను ఇచ్చిన మాటప్రకారం ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించి ఆర్థికంగా అభివృద్ది చేశారని, అలాంటి జగనన్న సంక్షేమాన్ని ప్రతి ఒక్కరూ విస్తృత ప్రచారం నిర్వహించి 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు అనంతరం ఏఎస్పేట మండలంలో నూతనంగా మంజూరైన 90 పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి పద్మజా రెడ్డి జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ మండల వైయస్సార్సీపి కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి నరసింహారెడ్డి జె సి ఎస్ మండలకన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి రాజవోలు సొసైటీ చైర్మన్ కల్లూరు ప్రభాకర్ రెడ్డి కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష మండల వైఎస్ఆర్సిపి నాయకులు అంబవరపు కోటిరెడ్డి షేక్ జిలాని భాష సురా శ్రీనివాసులరెడ్డి తిప్పిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ఎంపీడీవో ఎం భాస్కర్ మండల అధికారులు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నేడు పెళ్లకూరు కి ఎమ్మెల్యే కిలివేటి రాక



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య నేడు పెళ్లకూరు కి రానున్నట్లు మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.నేడు ఉదయం 9 గంటలకు మండల కేంద్రంలోని చాగణం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ నందు ఏర్పాటు చేసిన నూతనంగా మంజూరు చేయబడిన వైస్సార్ పించన్ కానుక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధులుగా పాల్గొంటారని వారు పేర్కొన్నారు.ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తో పాటు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి కూడ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొంటరాని తెలిపారు. ఈ కార్యక్రమానికి 13 సచివాలయ పరిధిలోని పింఛన్ దారులు, నాయకులు ప్రజాప్రతినిధులు ఆయా శాఖల అధికారులు వైస్సార్సీపీ నాయకులు సచివాలయ కన్వినర్లు గృహసారాదులు వైస్సార్సీపీ కార్యకర్తలు సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ఘనంగా గ్రంధి

## వెంకటేశ్వరరావు వర్ధంతి



**కోట,మేజర్ న్యూస్** సాగర్ గ్రంధి విద్యాసంస్థల చైర్మన్, జి.వి.ఆర్ ఫ్యాక్టరీ అధినేత గ్రంధి వెంకటేశ్వరరావు 2వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం మండల పరిధిలోని చిట్టేడులో జీవీఆర్ ఫ్యాక్టరీ నందు ఘనంగా నిర్వహించారు. మేనేజింగ్ డైరెక్టర్ గ్రంధి చల్లారావు వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు.అనంతరం గ్రంధి వెంకటేశ్వరరావు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ అకౌంటెంట్ చిట్టిబాబు,సిబ్బంది,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధి వైసిపి ప్రభుత్వం లోనే : మంత్రి కాకాని

**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:**పింఛన్ల పెంపు చారిత్రాత్మకమని, దేశంలో ఎక్కడా లేనివిధంగా పెద్దఎత్తున పింఛన్లను వాలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకు చేరుస్తూ, ఇచ్చిన మాట ప్రకారం రూ. 3 వేలు పింఛన్ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం తోటపల్లి గూడూరు ఎంపీడీవో కార్యాలయంలో తోటపల్లి గూడూరు మండలానికి సంబంధించి నిర్వహించిన వైయస్సార్ పెన్షన్ కానుక రూ. 3 వేలు పెంపు, నూతన పింఛన్ల మంజూరు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి విడతల వారీగా రూ 3వేలు పింఛన్ మొత్తాన్ని పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని, భారత దేశంలో పింఛన్ల పంపిణీలో ఏ రాష్ట్రాలు కూడా మన దరిదాపుల్లో లేవని చెప్పారు. అర్హులైన ప్రతిఒక్కరికి ఎవరి ప్రమేయం లేకుండా, సచివాలయాల ద్వారా పారదర్శకంగా ఏడాదికి రెండుసార్లు నూతనంగా పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. వివిధ రకాల పింఛన్లకు రూ 3 వేల నుంచి రూ పదివేల వరకు అందిస్తూ, ప్రతినెలా రాష్ట్ర వ్యాప్తంగా 66,08,225 మంది లబ్ధిదారులకు రూ 1959.38 కోట్లు పింఛన్లకు కేటాయిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. జిల్లాలో 3,19,952 మంది లబ్ధిదారులకు రూ. 95.54 కోట్లు చెల్లిస్తున్నట్లు చెప్పారు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే 40,732 మంది లబ్ధిదారులకు 12.25 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. తోటపల్లి గూడూరు మండలంలో 7712 మంది లబ్ధిదారులకు రూ. 2.12 కోట్ల రూపాయలను ప్రతినెలా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.గత టిడిపి



ప్రభుత్వంలో చెల్లించిన పింఛన్ల మొత్తానికంటే మూడు రెట్లు అదనంగా అందిస్తున్నామని చెప్పారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి పింఛన్ల పంపిణీ ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా, ఆత్మగౌరవం కల్పిస్తున్నట్లు మంత్రి చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ప్రజారంజక పాలన అందిస్తున్నారని, ప్రజలందరూ కూడా తమ ఆశీస్సులు అందించాలని మంత్రి కోరారు. స్వాతంత్రం వచ్చింది మొదలుకొని ఇప్పటివరకు కేవలం వైసీపీ ప్రభుత్వంలోనే సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని మంత్రి అన్నారు.అనంతరం వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు, చర్మకారులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, కిడ్నీ బాధితులకు నూతనంగా మంజూరైన పింఛన్లను, రూ. 3 వేలు పెరిగిన పింఛన్లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం కోడూరు గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను, సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. రూ 50 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ఒక్క కోడూరు గ్రామపంచాయతీలో తమ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 40 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా 60.78 కోట్ల నగదును ప్రజల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేసినట్లు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని మాట తప్పకుండా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. అమ్మ ఒడి, చేయూత, వాహన మిత్ర, పింఛన్లు, విద్యా దీవెన, వసతి దీవెన, ఈబీసీ నేస్తం, నేతన్న నేస్తం, రైతు భరోసా, మత్స్యకార భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలతో పేదల జీవన ప్రమాణాలను మెరుగుపడేలా పరిపాలనలో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి, అన్ని వర్గాల సంక్షేమానికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలందరూ ఆశీస్సులు అందించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్, గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు తలమంచి సురేంద్రబాబు, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, సహకార బ్యాంక్ చైర్మన్ కావల్ రెడ్డి హరిచంద్ర రెడ్డి, మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, వైసీపీ నాయకులు కావల్ రెడ్డి రంగారెడ్డి, దిలీప్ రెడ్డి, చిరంజీవి గౌడ్, గూడూరు విష్ణు మోహన్ రెడ్డి, జడ్పిటిసి శేషమ్మ, డి ఆర్ డి ఎ పి డి సాంబశివారెడ్డి, డి ఎల్ డి ఓ వసుమతి ఎంపీడీవో ప్రత్యూష, తాసిల్దార్ లావణ్య, మండల స్థాయి అధికారులు,కోడూరు పీహెచ్సీ వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలను త్వరగా పరిష్కరించాలి



**ఉదయగిరి మేజర్ న్యూస్.** అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లనుత్వరగా పరిష్కరించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం అన్యాయని సీఐటీయూ నాయకులు కాకు వెంకటయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట సమ్మెలో భాగంగా అంగన్వాడీలు నినాదాలతో కూడిన నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి ఇప్పటికైనా అంగన్వాడీలకు నెలకు రూ.26 వేలు వేతనం చెల్లించడంతోపాటు వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకురాళ్లు చాంద్ బేగం , ప్రమీలా, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలోనే బిసి లకు పెద్దపీట...డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్



**వెంకటగిరి మేజర్ న్యూస్** రాజకీయంలో పూర్తిగా వెనుక బడిన బిసి లను ఎంతోమందిని నాయకులుగా తయారు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది అని తెలుగుదేశం యువ నాయకులు డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ అన్నారు. విజయవాడలో జరిగిన జయహో బిసి సదస్సుకు హాజరైన వెంకటగిరి తెలుగుదేశం నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ చంద్రబాబు నాయుడుని కలిసి రాష్ట్రంలో బిసి లకు జరుగుతున్న అన్యాయంపై వివరించారు. అలాగే వెంకటగిరి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను వివరించారు. మస్తాన్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ తరపున వెనుకబడిన వర్గాలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బిసి లకు ఉన్న రిజర్వేషన్లను వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కుదించి బిసి లకు వెన్నుపోటు పొడిచారని మస్తాన్ యాదవ్ ఆరోపించారు. బిసి కార్పొరేషన్ లకు నిధులు ఇవ్వకుండా కార్పొరేషన్ లను నిర్వీర్యం చేశారని మస్తాన్ యాదవ్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు.

## వైస్సార్ భీమా నగదు అందచేత



**పెళ్లకూరు మేజర్ న్యూస్:** మండలంలోని పునబాక కొత్త హరిజన వాడ గ్రామానికి చెందిన పైపూరి శంకరయ్య ఇటీలవ రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో చనిపోయాడు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులుకు మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి చేతుల మీదుగా మృతుని కుటుంబసభ్యులకు 10 వేల రూపాయలను మట్టి ఖర్చుల నిమిత్తం అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, ఎంపిటిసి సభ్యులు కన్నలి కుమార్ స్వామి,స్థానిక సర్పంచ్ తడగల వాణి, నాయకులు లింగం నాయుడు, పివి రమణా రెడ్డి,సచివాలయ కన్వినర్ అట్ల కృష్ణయ్య పాల్గొన్నారు.

# గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిత్వం వైపు గడ్డం అడుగులు.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** గూడూరు రూరల్ మండలం కొమ్మనేటూరు ఎంపీటీసీ సభ్యుడు గడ్డంసహదేవ్అలియాజ్ వెంకట సుబ్బయ్య గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిత్వం వైపుగా అడుగులు వేస్తున్నారు. ఇందుకు సంబంధించి పార్టీ నేతలతో ఇప్పటికే సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. స్థానికత ప్రాతిపదికన ఎంపీటీసీ సభ్యుడు సహదేవ్ కూడా ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న వారి వరుసలో ఉన్నారు. వ్యాపార రీత్యా నెల్లూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో స్థిరపడినా, పుట్టిన గడ్డ మీద ఉన్న మమ కారంతో అనేక కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ప్రజా క్షేత్రంలో తొలిసారిగా అడుగుపెట్టి ఎంపీటీసీ సభ్యుడుగాస్వతంత్రంగా బరిలో నిలిచారు. విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. అనంతరం వైసిపి తీర్థం పుచ్చుకొని ప్రస్తుతం వైకాపాలో కొనసాగుతున్నారు. వివరాల్లోకి వెళ్తే గడ్డం సహదేవ్ గూడూరు నియోజకవర్గంలో విద్యాభ్యాసం పదవ తరగతి వరకు కొనసాగింది. ఆ తర్వాత ఇంటర్, డిగ్రీ, ఉన్నత విద్య కోసం పట్టణాలకు వెళ్లారు. తదుపరి ఆర్టీసీ లో కండక్టర్ గా ఉద్యోగం చేశారు.ఆ సమయం లోనే ఉపాధి అవకాశాలు యువతకి కల్పించడంలో తనదైన శైలిలో ముందుకు సాగారు. నెల్లూరులో ఇమేజ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ పేరుతో కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ ను స్థాపించి మీ అందరితో కంప్యూటర్ రంగంలో ప్రవేశం కల్పించారు. జీవనోపాధి అవకాశాలు మెరుగుపరిచారు. అనంతరం రాజకీయాలపై మక్కువతో ఉద్యోగం వదిలి స్వతంత్ర అభివృద్ధిగా గూడూరు మండలం కొమ్మనేటూరు ఎంపీటీసీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొంది వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆ తర్వాత కూడా అనేక సేవా కార్యక్రమాలు పాల్గొన్నారు. క్రీడా పోటీల నిర్వహణలో సహకారం అందించారు. విద్యావసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేశారు. ఈసారి జరిగే శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందు నుంచే పావులు కలిపారు. ఈ క్రమంలో భాగంగా పార్టీ అగ్ర నాయకుల నుంచి లోకల్ గా ఉండే నాయకత్వం వరకు అందరితో సత్సంబంధాలు నెరిపారు..

# గురుకులంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలం కల్లూరు, తిరుమూరు, దుగరాజపట్నం సచివాలయాలకు సంబందించిగురువారం వాకాడు గురుకుల పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జరిగింది.ఎంపీడీవో తోటగోపి నాథ్,వాకాడు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి క్రీడాకారులుకు క్రీడా పరికరాలు అంద జేశారు.ఈసందర్భంగా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తాను చదువు కొనే రోజుల్లో పొలాల్లో ఆటలు ఆడుకొనే వరమన్నారు కానీ మన ముఖ్య మంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ప్రోత్సహించారన్నారు. కల్లూరు సచివాలయం నుంచి 4 టీములు పాల్గొనడం సంతోషంగా ఉండన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు, వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాకాటి జనార్దన్ రెడ్డి, యస్ ఎ ఎల్ సి ఇ ఎఫ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి ప్రవీణ్ కుమార్,సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎంలు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లకు పోషకాహారం అందించండి

### ఆర్.టి.ఐ గూడూరు డివిజన్ కరస్పాండెంట్ ఉయ్యాల ప్రణయ్

కోట మేజర్ న్యూస్ కోట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగనవాడి సెంటర్లకు పోషకాహారం పంపిణీ చేసి పిల్లలకు ,గర్భిణీ స్త్రీలకు ,బాలింతలకు అందించాలని పవర్ ఆఫ్ ఆర్టిఐ గూడూరు కరస్పాండెంట్ ప్రణయ్ అన్నారు. గత కొద్దిరోజులుగా అంగనవాడి కార్యకర్తలు చేపట్టిన సమ్మె కారణంగా అంగన్వాడీ సెంటర్లు మూతపడ్డాయని వాటిని వెంటనే తెరిపించాలని గురువారం సిడిపిఓ ముని కుమారికి వినత పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రణయ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో వైఎస్సార్ కిట్లు ,బాలామృతం, పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు వెంటనేఅందించాలని కోరగా సిడిపిఓ ముని కుమారి స్పందిస్తూ ఇప్పటికే సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్ల చే పోషకాహారం అందించే ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. నికి సంబంధించి మెటీరియల్ సిద్ధం చేశామని ముని కుమారి సానుకూలంగా స్పందించారు. పోషకాహారం అందివ్వడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే తమకు తెలియజేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.


**CHANGE OF NAME**

I, CHANDA MAHAVEER SANGHAVI W/o MAHAVEER KUMAR JAIN Residing at D.No.14-1-22, Sanghavi Towers, Mandapala Street, Nellore, SPSR Nellore Dt.(A.P) Parents of MITHKUMAR JAIN S/o MAHAVEER JAIN (Old Name) bearing passport No.J0672482 declare that my son name has changed to **MITH JAIN S/o MAHAVEER KUMAR JAIN** (New Name).

(TH NLR)

**CHANGE OF NAME**

I, CHANDA MAHAVEER SANGHAVI W/o MAHAVEER KUMAR JAIN Residing at D.No.14-1-22, Sanghavi Towers, Mandapala Street, Nellore, SPSR Nellore Dt.(A.P) Parents of MITHKUMAR JAIN S/o MAHAVEER JAIN (Old Name) bearing passport No.J0672482 declare that my son name has changed to **MITH JAIN S/o MAHAVEER KUMAR JAIN** (New Name).

**CHANGE OF NAME**

I, MAHAVEER JAIN S/o PUSHPARAJ (Old Name) resident of D.No. 14-1-22, Sanghavi Towers, Mandapala Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **MAHAVEER KUMAR JAIN S/o PUSHPARAJ (New Name).**

**CHANGE OF NAME**

I, NEHA D/o MAHAVEER JAIN (Old Name) bearing Passport No. J0672437 resident of D.No. 14-1-22, Sanghavi Towers, Mandapala Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **NEHA JAIN D/o MAHAVEER KUMAR JAIN (New Name).**

**CHANGE OF NAME**

I, MAHAVEER KUMAR S/o PUSHPARAJ (Old Name) Bearing Passport No.J0672075 resident of D.No. 14-1-22, Sanghavi Towers, Mandapala Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **MAHAVEER KUMAR JAIN S/o PUSHPARAJ (New Name).**


# ప్రభుత్వానికి పట్టిన దెయ్యాన్ని వదల కొడుతాం. అంగన్వాడీ కార్యకర్తల హెచ్చరిక.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** ప్రభుత్వానికి పట్టిన దెయ్యాన్ని వదలగొడతామని అంగన్వాడీ కార్యకర్తలు హెచ్చరించారు. నాయుడుపేట ఐసిడిఎస్ వద్ద అంగన్వాడీల నిరవధిక సమ్మె 24వ రోజుకు చేరుకున్న సందర్భంగా గురువారం నాడు అంగన్వాడీ ప్రాజెక్ట్ కార్యదర్శి ఎన్ శ్యామలమ్మ, సిఐటియు నాయకులు శివకవి ముకుంద మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి దెయ్యం పట్టిందని,ఆ దెయ్యాన్ని వదల కొడతామని, ప్రభుత్వానికి పట్టిన దయ్యం వదలందే అంగనవాడి సమస్యలు పరిష్కారం కావని,ఆ దయ్యాన్ని వదలగొట్టే పనిలో ఉన్నామని వారు తెలిపారు. న్యాయమైన తమ డిమాండ్లను పరిష్కరించమని వేడుకుంటుంటే తమను అణగదొక్కే విధంగా భయకంపితులను చేస్తూ హెచ్చరికలు చేయడం తగదని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సంధ్య,నాగమ్మ, చంగమ్మ,మేరీ, ప్రమీల, శ్యామలమ్మ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలవేటి సంజీవయ్యకు నాయుడుపేట ఏఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సహకారంతో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ గా రెండోసారి ఎన్నికైన తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి గురువారం నెల్లూరులోని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాసంలో మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రెండవసారి తనను నాయుడుపేట ఏఎంసి చైర్మన్ గా నియమించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. నాయుడుపేట ఏఎంసి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు తంబిరెడ్డి సురేష్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్ లు దువ్వూరు లక్ష్మీనారాయణ రెడ్డి,షేక్ షబ్బీర్, వైసిపి నాయకులు ముత్యాల రెడ్డి, రాఘవరెడ్డి, దక్కిలి కృష్ణయ్య, పేర్నాటి రాహుల్, భారత్, గోపి పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

## సి ఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారు-ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**తిరుపతి జిల్లా ఓజిలి సూర్య మేజన్ న్యూస్.** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు.పింఛన్ పెంపు మాట సీఎం జగన్ నిలబెట్టుకున్నారని తెలిపారు.ఓజిలి మండలం ఎం.పి.డి.ఓ కార్యాలయంలో గురువారం నూతన పింఛన్ల ను ఆయన అందజేశారు.ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 2024లో 5,704 మందికి రూ.1కోటి 72లక్షల34 వేలు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.ఓజిలి మండలంలో నూతనం గా 42 పింఛన్లు మంజురైనట్లు తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివరామ సుబ్బయ్య,ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి,జడ్పిటిసి రవీంద్ర రాజు,కుందాం సోసైటీ అధ్యక్షులు రాజారామ్ రెడ్డి జే.సి.ఎస్ కన్వీనర్ షేక్ ఖాదర్ భాష,మండల కన్వీనర్ పాదర్తి హరినాద్ రెడ్డి,ఎంపీటీసీ రఘు రామరాజు,మహిళా అధ్యక్షురాలు పాకనాటి ప్రవీణ,వైసీపీ సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి,కనుపర్తి గోపాల్ రెడ్డి,ముమ్మాడి సుబ్బా రావు యాదవ్,పిండుకూరు పుల్లారెడ్డి,వేణు రెడ్డి,ఈశ్వర్ రాజు రామచంద్ర రాజు,సుకుమార్ రాజు,పాపాడి రవీంద్ర రెడ్డి,ఎద్దు పెంచలయ్య,కాటూరి శేఖర్, సర్పంచులు ప్రభాకర్ రాజు, గోపాలయ్య,సాయిరామ్, సచివాలయ కన్వీనర్ పర్వతాల మురుగేష్,ఈ.ఓ.పి.ఆర్.డి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తంబి రెడ్డి జనార్ధన్ రెడ్డి సమర్ధతకు రెండవసారి పట్టం

**నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ గా తంబిరెడ్డి నియామకం.**
**వ్యవసాయ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపిన ఏఎంసీ చైర్మన్**
**సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య కు అభినందనలు.**
**రెండవసారి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన తంబి రెడ్డి జనార్ధన్ రెడ్డికి పలువురు హర్షం, ప్రశంసలు,శుభాకాంక్షలు వెల్లువ.**



**తిరుపతి జిల్లా నాయుడుపేట మేజర్ న్యూస్** రాజకీయ విలువలు, సమర్థవంతమైన నాయకత్వం, ప్రజా పాలన,నిత్యం అందుబాటులో ఉండి,ప్రజా సమస్యల పరిష్కారానికి,పార్టీ పటిష్టతకు పని చేస్తున్న తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి సమర్థతకు ప్రభుత్వం జనవరి 12వ తేదీ 2023 గురువారం మొదటిసారిగా ఏఎంసీ చైర్మన్గా పట్టం కట్టడం జరిగింది . ఏఎంసి చైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టిన తంబి రెడ్డి జనార్దన్ రెడ్డి కి ప్రభుత్వం ఒక కోటి 85 లక్షలు వసూళ్లు చేయాలని టార్గెట్ ఇచ్చినప్పటికీ మూడు కోట్ల 17 లక్షల రూపాయలను వసూలు చేసి నెల్లూరు తిరుపతి చిత్తూరు జిల్లాలకు సంబంధించి రెండవ స్థానం బహుమతి అందుకున్న చైర్మన్ నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ ను 6 కోట్ల 50 లక్షల రూపాయలు ఆదాయంలో ఉంచడం జరిగింది. అంతేకాకుండా రాబోవు మూడు నెలల్లో గ్రేడ్ వన్ ఏఎంసి గా ఎన్నిక కాబోతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా కోటి 60 లక్షల రూపాయలతో రైతులకు పొలాలలోకి వెళ్లడానికి డొంక రోడ్ల ఎస్టిమేషన్లు ఏసి ఆయన తెలిపారు. అలాగే ఎల్లకూరు మండలం చిల్లకూరు వద్ద ఐదు సెంట్ల భూమిలో టోల్గేట్ ఏర్పాటు చేయుటకు ఐదు సెంట్ల భూమిని రేపు సర్వే చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మరో కోటి రూపాయలతో మదనంగా రైతులకు అందుబాటులో ఉండే విధంగా డొంక రోడ్లు నిర్మాణం కొరకు ఎస్టిమేషన్లు వేయడం జరిగిందని తెలియజేశారు.

తిరుపతి జిల్లా, నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రెండోసారి తంబిరెడ్డి జనార్థన్ రెడ్డిని నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు అందుకున్న ఆయన గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సహకారంతో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ గా రెండోసారి ఎన్నికైన తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి ఎమ్మెల్యే సంజీవయ్య తో కలిసి గురువారం నెల్లూరులోని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి శాలువాలు కప్పి,పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రెండవసారి తనను నాయుడుపేట ఏఎంసి చైర్మన్ గా నియమించిన మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి,ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.నాయుడుపేట ఏఎంసి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నాయుడుపేట ఏఎంసి అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించాలని కోరారు. అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యలు తంబిరెడ్డి జనార్దన్ రెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు తంబిరెడ్డి సురేష్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్ లు దువ్వూరు లక్ష్మీనారాయణ రెడ్డి,షేక్ షబ్బీర్, వైసిపి నాయకులు ముత్యాల రెడ్డి, రాఘవరెడ్డి, దక్కిలి కృష్ణయ్య, పేర్నాటి రాహుల్, భారత్, గోపి పలువురు వైసిపి నాయకులు ఉన్నారు. వైకాపా నాయుడుపేట మండల అధ్యక్షులు తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డికి ఏఎంసీ చైర్మన్ గా మరో ఆరు నెలలు పొడిగిస్తూ నియమక ఉత్తర్వులు వెలువడడంతో పలువురు ప్రముఖులు ప్రశంసించి, అభినందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జగనన్న అభిమానించే ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వెంటే ఉండి పార్టీకి విధేయుడుగా,విశ్వాపాత్రులుగా ప్రజాసేవే లక్ష్యంగా సేవలందించిన తంబిరెడ్డికి పదవి కేటాయించడం అభినందనీయమన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోనూ, నాయుడుపేట మండలాల్లోని ప్రతి గ్రామంలో అందరివాడుగా సుపరిచితుడుగా పేదల పక్షపాతిగా పేరొందిన తంబిరెడ్డి ప్రజా నేతగా అంచలంచెలుగా ఎదిగారు.నాడు గడపగడప కార్యక్రమం నుండి నేడు ఇంటింటికి జగనన్న కార్యక్రమం వరకు పార్టీ పిలిపిచ్చిన ప్రతి కార్యక్రమంలోనూ,ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ చురుకైన పాత్ర పోషిస్తూ,ప్రజా సేవకుడిగా,సమర్ధత,విధేయత, విశ్వసనీయత,విలువలు కలిగిన నాయకుడిగా ప్రజాదరణ పొందారన్నారు. తంబిరెడ్డి సేవలకు సముచిత స్థానం కల్పించడంపై స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య,రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఆయన అభిమానులు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాయుడుపేటలో నూతన పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** నాయుడుపేట రూరల్ లో మంజూరైన నూతన పెన్షన్ లను 54 మందికి సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్థానిక వైసిపి నేతలు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీపింఛన్ పెంపు మాట నిలబెట్టుకున్నారని తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి,వైసిపి సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, జలదంకి విజయబాబురెడ్డి,కౌన్సిలర్ పాపా రెడ్డి చంద్రారెడ్డి,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ



చైర్మన్ గంధవల్లి సిద్దయ్య, వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఈద రత్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటగిరిలో చంద్రబాబు బహిరంగ సభను విజయవంతం చేయాలి - మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** వెంకటగిరిలో ఈనెల 9వ తేది న తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగునున్న రా కదలి రా బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. బుధవారం నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సూళ్లూరుపేట నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటగిరిలో జరగనున్న రా కదలి రా బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ సభ్యులు పేరం శెట్టి శ్రీరాం ప్రసాద్, సూళ్లూరుపేట రూరల్ పార్టీ అధ్యక్షులు శంకరయ్యా యాదవ్, తడ పార్టీ అధ్యక్షులు మురళి రెడ్డి, నాయుడుపేట రూరల్ పార్టీ అద్యక్షులు అశోక్ రెడ్డి, ఓజిలి పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, దొరవారిసత్రం మండలపార్టీ అధ్యక్షులు



శ్రీనివాసులు నాయుడు , పెళ్లకూరు మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శ శేఖర్ నాయుడు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, పార్టీ నాయకులు ప్రసాద నాయుడు, కోటి, రమణయ్య, పరశు రామ్తుదితరులు పాల్గొన్నారు.

## విష జ్వరాలతో మూలుగుతున్న కల్లూరు పంచాయతీ.

## ప్రతి ఇంట్లో జ్వరంతో హాస్పిటల్ దారి పడుతున్న కల్లూరు ప్రజలు.

## పట్టించుకోని అధికారులు.



**దొరవారిసత్రం (మేజర్ న్యూస్):** తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలంలోని కల్లూరు పంచాయతీలో కల్లూరు గ్రామం నందు గత మూడు వారాలుగా జ్వరాలతో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతూ హాస్పిటల్ కు క్యూ కడుతున్నారు. మూడు వారాల నుంచి విష జ్వరాలతో కల్లూరు ప్రజలు అవస్థ పడుతున్నా అటువైపు ఏఎన్ఎంలు గాని ఆశ వర్కర్లు గాని పట్టించుకోవడం లేదు. వరదలు వచ్చి వారాలు గడుస్తున్న ప్రభుత్వ సిబ్బంది గ్రామంలో సంచరించకపోవడం విడ్డూరంగా ఉంది. సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ సచివాలయాని కి వచ్చినా కల్లూరు లో ప్రజలు విష జ్వరాలతో అల్లాడిపోతున్న సచివాలయ సిబ్బందికి తెలియదా? దీనిపై సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కల్లూరు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# చదువుతోనే అభివృద్ధి సాధ్యం

## - ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** అసాధ్యాలను సైతం



సుసాధ్యం చేసి,అభివృద్ధి సాధించాలంటే చదువుతో వీలవుతుందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు.గురువారం నాయుడుపేట పట్టణ సమీపంలోని కేఎంఆర్ కన్వెన్షన్ లో జరిగిన విజన్ ఎడ్యుకేషనల్ మహోత్సవంలో ఎమ్మెల్యే కిలివేటిసంజీవయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదోడి తల రాతను మార్చేది చదువు మాత్రమే అన్నారు. చదువుతోనే పిల్లలలో విజ్ఞానం విలసిల్లుతుందన్నారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు వందనాలు తెలియజేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విజన్ హైస్కూల్ కరస్పాండెంట్ సురేష్ రెడ్డి,మాజీ ఎన్డిసిసిబి డైరెక్టర్ కలికి మాధవరెడ్డి,సీనియర్ వైసీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, చదలవాడ కుమార్ పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల, పురుగుమందుల

## షాపులను తనిఖీచేసిన అధికారులు

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో, మండలంలోని వివిద గ్రామాల్లో గురువారం వ్యవసాయాధికారులు ఎరువుల, పురుగుమందుల షాపులను తనిఖీ చేశారు. ఆత్మకూరు వ్యవసాయసహాయసంచాలకులు వి.దేవసేనమ్మ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. జనతారైతుబజార్, సిండికేట్ఫార్మర్స్సొసైటి, మనగ్రోమోర్, అంజనాఅగ్రిక్లినిక్, జైకిసాన్ షాపులలోని రికార్డులను, నిల్వలను వారు తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతుభరోసాకేంద్రాల్లో రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని, 64మెట్రిక్టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ప్రవేటు డీలర్లవద్ద 74మెట్రిక్టన్నుల యూరియా నిల్వ ఉందన్నారు. ఎరువులను ఎంఆర్పి ధరలకన్నా అధికంగా విక్రయించరాదని వారు సూచించారు. రికార్డులు ఎప్పటికప్పుడు తాజాగా నమోదు చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని వారు సూచించారు. ఎంఆర్పి ధరలకన్నా అధికంగా అమ్మితే వారి లైసెన్సులు రద్దుచేస్తామని అధికారులు హెచ్చరించారు. యూరియాను రైతులకు అందుబాటులో ఉండేలా చూస్తామని, ఎవరూ ఆందోళన చెందరాదన్నారు. క్రమంతప్పకుండా యూరియానిల్వలను ఆర్బికెల్లో, ప్రవేటు డీలర్ల వద్ద అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని వారు వివరించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.కిషోర్బాబు, స్థానిక సిండికేట్రైతుసేవాసహకారసంఘ చైర్మెన్ సానా వేణుగోపాల్రెడ్డి, డీలర్లు హాజరయ్యారు.

# అంగన్వాడీలకు ఇచ్చినమాట నిలుపుకోని ముఖ్యమంత్రి

## -మహిళలపట్ల కనికరంలేని ఘనుడు

## -24వరోజుకుచేరుకొని కొనసాగుతున్న సమ్మె



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** అంగన్వాడీలకు ఇచ్చిన మాటనిలుపుకోలేని ముఖ్యమంత్రి ఆ మహిళలను రోడ్డెక్కించిన ఘనుడని సిపిఎం, సిఐటియు, అంగన్వాడీ వర్కర్స్అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు తీవ్రస్థాయిలో ప్రభుత్వ వైఖరిపట్ల ధ్వజమెత్తారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతనెల12వతేదీ నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మెకు గురువారానికి 24వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ఇందులో భాగంగా వారంతా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం కొనసాగిస్తున్నారు. రోజుకొకతరహాలో వినూత్నతరహా నిరసనలు సాగిస్తున్నారు. ప్రభుత్వవైఖరిపట్ల వారంతా నిరసనతో గళమెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తిస్తున్నారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు నినదించారు. అంగన్వాడీ వర్కర్స్అండ్హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, ఈసమ్మెకు సంఘీభావంగా పాల్గొన్న సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్రాజు, తదిరులు ప్రసంగించారు. తీవ్ర ఆవేదనలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెబాటకు నిర్ణయించుకొని మంగళవారం నుండి విధులకు హాజరుకావడం లేదని, అయినా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దారుణమని, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. తెలంగాణా కన్నా అదనంగా మనరాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులకు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి మాటతప్పారని, మడమతిప్పారని, మహిళలన్న ఇంగితజ్ఞానం కూడా లేకుండా వారిని రోడ్డెక్కించారని తీవ్రంగా విమర్శించారు. కనీసవేతనాలివ్వాలని పదేపదే అంగన్వాడీలు కోరుతూ న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని ప్రాధేయపడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. పూర్తిసమయం కేటాయించి ప్రభుత్వం సూచించిన నియమావళిమేరకు విధులు నిర్వహిస్తున్నా తమకు కనీసవేతనాలిచ్చే అంశం మాత్రం పట్టించుకోవడం లేదని యూనియన్ ప్రాజెక్టుకమిటీ కార్యదర్శి రాధ పేర్కొన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీలందరికీ సుప్రీమ్కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్ఆర్ఎస్ను రద్దుచేయాలని, వేతనంతోకూడిన మెడికల్లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్లను బలోపేతం చేయాలన్న డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకుడు గద్దర్బాబు,అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులను నిర్లక్ష్యంచేయడం తగునా

## - 10వరోజుకు చేరిన నిరవధికసమ్మె

## ప్రత్యామ్నాయవాహనాన్ని అడ్డుకున్న కార్మికులు



ఆత్మకూరు,మేజర్న్యూస్: మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అమలుచేయకుండా మాటతప్పడం తగునా అని పలువురు సిపిఎం,సిఐటియు,మున్సిపల్కార్మికసంఘ నాయకులు ప్రశ్నించారు. సిఐటియు అనుబంధ మున్సిపల్ వర్కర్స్అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో న్యాయమైన కోర్కెల సాధనకోసం చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి 10వరోజుకు చేరుకొని కొనసాగుతుంది. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట వారు నిరసన కార్యక్రమం సాగిస్తున్నారు. కాగా మున్సిపల్ అధికారులు చెత్తను తొలగించేందుకు ప్రత్యామ్నాయంగా ఒక వాహనాన్ని ఏర్పాటుచేయగా నాయకులు, కార్మికులు అడ్డుకున్నారు.ఈసందర్భంగా ,సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్రాజు, సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, మున్పిల్కార్మికసంఘ కార్యదర్శి జి.నాగేంద్ర తదితరులు ప్రసంగించారు. జగన్మోహన్రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు ఏమాత్రం అమలుకునోచుకోలేదని, ఎన్నిదపాలు విన్నవించినా, ఆందోళనలకు దిగినా స్పందించనందున అనివార్యమై నిరవధిక సమ్మెకు తమ యూనియన్ అధిష్టానం నిర్ణయించిందని సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మికుల సంఘం కార్యదర్శి జి.నాగేంద్ర, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్రాజులు పేర్కొన్నారు. గత ఎన్నికలకు ముందు పాదయాత్ర నిర్వహించిన జగన్మోహన్రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని, సమానపనికిసమానవేతనం ఇస్తామని హామీ ఇవ్వగా ఈనాటికీ అమలుకు నోచుకోలేదన్నారు.కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్న హామీ కూడా అమలుకునోచుకోలేదని వారు విమర్శించారు. తాము ప్రభుత్వ ఉద్యోగులమంటూ తమ కుటుంబాల్లో సంక్షేమపథకాలు వర్తింపజేయడం లేదని ఆవేదనతో తెలిపారు. కరోనా సమయంలో కార్మికులు పలువురు మృతిచెందగా ఒక్కో కుటుంబానికి 10లక్షల రూపాయల ఆర్థికసాయమందిస్తామన్నారని, ఈనాటివరకు చెల్లించలేదని, కనీసవేతనాలివ్వనందున చాలీచాలని వేతనాలతో నానా అవస్థలు పడుతున్నామని, ప్రభుత్వం కార్మికులపట్ల ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున తమ యూనియన్ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మె అనివార్యమైందని పేర్కొన్నారు. . ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు గౌరవాధ్యక్షుడు రూబిన్, అధ్యక్షుడు ఎస్.డి.రిజ్వాన్, కోశాధికారి యు.గురవయ్య, ఎం.భాస్కర్, దేవరపాటి చిన్నబాబు, జి.శ్రీను, ఎం.కమలమ్మ, పి.ధనమ్మ,పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేకపాటిచే పెన్షన్ పంపిణీ కార్యక్రమం నేడే

## –ఎండివో ఐజాక్ప్రవీణ్

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరులో శుక్రవారం శాసనసభ్యులు మేకపాటి విక్రమ్రెడ్డిచేతులమీదుగా పెంచిన 3వేలరూపాయలవంతున పెన్షన్ను పంపిణీ చేస్తామని స్థానిక ఎంపిడివో పి.ఐజాక్ప్రవీణ్ తెలిపారు. ఉదయం 10గంటలకు స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో పెన్షన్ను లబ్దిదారులకు పంపిణీ చేస్తామని, అందరూ లబ్దిదారులు ఈకార్యక్రమానికి హాజరుకావాలని ఎండివో కోరారు. ప్రభుత్వం ఈనెలనుండి పెన్షన్ మొత్తాన్ని 3వేలరూపాయలకు పెంచిందని ఆమేరకు పంపిణీ జరుగుతుందని ఐజాక్ప్రవీణ్ పేర్కొన్నారు. ఆయా పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వాలెంటీర్లు పెన్షనర్లందరూ ఈకార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలని ఎండివో ఐజాక్ప్రవీణ్ కోరారు.



# ఉమ్మడి కార్యాచరణ తో సమిష్టిగా పని చేద్దాం ప్రజా ప్రభుత్వం స్థాపిద్దాం



### జనసేన తెలుగుదేశం కలయిక తో భారీ మెజారిటీ చూపిద్దాం- పొంగూరి నారాయణ

**నెల్లూరు మేజర్ న్యూస్** మాజీ మంత్రివర్యులు నెల్లూరు సిటీ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గపు ఇంచార్జ్‌జనసేన పార్టీ నెల్లూరు సిటీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వేములపాటి అజయ్ సూచనలతో వై సి పి నాయకుల ఉసిగొల్పులకు లొంగక కలిసి మెలిసి పనిచేస్తామని జనసేన పార్టీ మద్దతు తెలుపుతూ పొంగూరు నారాయణ ని వారి క్యాంప్ ఆఫీసులో చిరంజీవి యువత నాయకులు జనసేన నాయకులు ఈ రోజు కలసి జనసేన కార్యకర్తలు చిరంజీవి యువత సిటీలో బలంగా ఉన్నారని కలసి అభ్యర్థి ఎవరైనా కూడా ప్రజా ప్రభుత్వం స్థాపించి విధంగా పని చేసేందుకు మేమందరం సిద్ధమని పొంగూరు నారాయణ కి తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా పొంగురు నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కష్టం లో ఉన్నపుడు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్న పార్టీ అధ్యక్షుల నిర్ణయానుసారం అభ్యర్థులు ఎవరైనా కూడా అందరం కలిసి ప్రజా ప్రభుత్వం స్థాపిద్దాం ఎవరు ఎంత ఉసిగొలిపినా కూడా నేను గొడవలకు పోయేవాడిని కాదని నేను చేసిన అభివృద్ధి సమాధానం చెబుతుంది.సిటీలో ఎక్కడ తిరిగినా కూడా ప్రజా ప్రభుత్వానికి మద్దతు ఉంది జనసేన తెలుగుదేశం కార్యకర్తలకు స్నేహపూరితమైన వాతావరణం ఉంది ఇదే వాతావరణంతో ఎన్నికల్లో గెలుస్తామని అని నారాయణ తెలిపారు నెల్లూరు సిటీలోని 28 డివిజన్లో చిరంజీవి యువత సభ్యులు అలాగే జనసేన కార్యకర్తలు కలిసి క్యాంపెయిన్ నిర్వహించేందుకు సిద్ధమని 3500 కోట్ల రూపాయలతో నెల్లూరు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దిన అనుభవగ్నులతో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందని చిరంజీవి యువత మరియు జనసేన పార్టీ నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నారాయణ గారితో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులుజనసేన సీనియర్ నాయకులు ఏటూరి రవికుమార్ చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు ఈగి సురేష్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,గుర్రం కిషోర్,రామ్ చరణ్ యువత సిటీ అధ్యక్షుడు ప్రసాద్,జనసేన జిల్లా ఉపాధ్యక్షులు సుధీర్ బద్దిపూడి,జిల్లా కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,సిటీ కార్యదర్శి హేమచంద్ర యాదవ్,కార్పొరేషన్ సంయుక్త కార్యదర్శి చిన్న రాజా,నరసింహ,మౌనిష్ షాజహాన్,వర్షన్,వీర మహిళలు హైమావతి,కృష్ణవేణి,నాగరత్నం,రేణుక,హసీనా,భారతి తదితరులు పాల్గొన్నారు

# డా,మాసిలామణీని ఇబ్బందులకు గురి చేస్తున్న...వనిపెంట సుబ్బారెడ్డిని అరెస్టుచేయాలి



### .ఎమ్మార్పీఎస్ ఏడీపీఎస్ సంఘాల డిమాండ్

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని డా మాసిలామణీ పై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ నేడు వింజమూరు స్థానిక ఆర్%ఆ%బీ బంగ్లా నందు ఎమ్మార్పీఎస్ దళిత సంఘాల నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగ,ఏడీపీఎస్ జిల్లా నాయకులు గుజ్జు చెన్నయ్యలు మాట్లాడుతూ... దాదాపు ముప్పై అయిదు సంవత్సరాల నుండి మెట్టప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో డా మాసిలామణీ వైద్యసేవలు అందిస్తూ పేద ధనిక తారతమ్యాలు లేకుండా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న...డా,మాసిలామణీ ని దాదాపు పది హేను రోజులగా ఆప్రాంతంలో రోడ్ వేస్తున్న కాంటాక్టర్ అయినా వనిపెంట సుబ్బారెడ్డి రోడ్ వేసే క్రమంలో అదే లైనులో మూడు ఇండ్లు ఉంటే...రెండు ఇల్లకు రోడ్ వేసి కేవలం ఎస్సీ దళితుడనే కారణంతో డా,మాసిలామణీ కి నిర్దాక్షిణ్యంగా రోడ్ వేయకుండా...రోడ్ వేసిన మరుక్షణం నుండి హాస్పిటల్ కు ఎవరు రాకుండా ఆ రహదారిని నిర్బంధించి ఎక్కడ లేని విధంగా వాటర్ క్యూరింగ్ పేరుతో దాదాపు పదిరోజులు పాటు హాస్పిటల్ కు వచ్చే రోగులను మరియు అత్యవసరంగా వచ్చే వారికి ఇబ్బందులు గురిచేస్తూ అదే కాకుండా డా,మాసిలామణీ ని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళిన వారు ఇప్పటి వరకు చర్యలు చేపట్టలేదని ఒక పక్క ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారని...మరో సారీ నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై నల్లటి ఆయిల్ ను పోసి మరీ అవమాన కరంగా వ్యవహరిస్తున్న షాడో ఎంపీపీ వనిపెంట సుబ్బారెడ్డిని జిల్లా ఉన్నతాధికారుల స్పందించి ఇరవై నాలుగు గంటల్లో అరెస్ట్ చేయాలని..లేదంటే ఎమ్మార్పీఎస్ ఏడీపీఎస్ మరియు అన్ని దళిత ప్రజా సంఘాలను కలుపుకుని ఎంతటి త్యాగానికైన సిద్దపడతామని వారు హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మంద సుజాత మాదిగ,ఎంఎస్పీ మరియు దళిత సంఘాల నాయకులు,పి.నారాయణ,ఎన్,క్రిష్ణ,పి,బాల కేశవులు,జి,వెంగళరావు, జి,రవీంద్ర,జి,రాజా తదితరులు పాల్గొన్నారు

# పైనం పురంలో హై టెన్షన్.... టవర్ పై నిరసన

### సాయంత్రం దాకా టవర్ పైనే ఉన్న వైనం.

**ముత్తుకూరు, జనవరి 4( మేజర్ న్యూస్)** సముద్ర తీర ప్రాంతం వెంబడి పైనం పురం వద్ద హై టెన్షన్ నెలకొన్నది. ఆ గ్రామానికి చెందిన పెదకాల రమణయ్య వినూత్న రీతిలో న్యాయం కోసం అర్జిస్తూ పరిహారం ఇవ్వాలంటూ హై టెన్షన్ టవర్ పై నిరసన చేపట్టారు. గురువారం ఈ సంఘటన చోటు చేసుకుంది. సర్వే నెంబర్ 289లో ఉన్నటువంటి తన పొలంలో కొంత భాగం నందు హై టెన్షన్ టవర్ నిర్మాణం చేస్తున్నారని పరిహారం ఇవ్వకుండా పనులు ఏమిటని బాధితుడు ప్రశ్నిస్తూ ఆందోళన చేశారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం జరిగింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు బాధితుడు నిరసన చేశారు. ఆయన పొలంలో నిర్మాణంలో ఉన్న టవర్ ఎక్కి తాను చనిపోతానంటూ అధికారులకు హెచ్చరిక చేశారు. నష్ట పరిహారం చెల్లించకుండా పనులు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఎత్తైన భాగానికి వెళ్లి టవర్ పై కూర్చుని న్యాయం కావాలంటూ అధికారులను వేడుకున్నారు. టవర్ నిర్మాణానికి గతంలో ఇచ్చిన నాలుగు లక్షల 50 వేల రూపాయలు తనకు చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతో అక్కడకు పోలీస్ శాఖ అధికారులతో పాటు ఏపీ ట్రాన్స్కో అధికారులు కూడా వచ్చారు. హై టెన్షన్ టవర్ ఎక్కి నిరసన చేయడం మంచి పద్ధతి కాదని



ప్రాణాలు కోల్పోతే ఎవరు బాధ్యులని అధికారులు నచ్చజెప్పి బతిమిలాడిన ఆయన కిందకు దిగలేదు. బాధితుడు కుటుంబ సభ్యులు కూడా టవర్ కింద ఉండి తమ గోడు మీడియాకు వివరించారు. ప్రభుత్వం న్యాయం చేయాలని ఆయన కోరారు

# గుణ్ణం ను పరామర్శించిన పలువురు నేతలు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండల బిజెపి మాజీ అధ్యక్షులు గున్నం ప్రసాదరెడ్డి మాతృమూర్తి గుణ్ణం నారాయణమ్మ మృతి చెందగా ఆమె కుమారుడు గుణ్ణం ప్రసాద్ రెడ్డి ని పలువురు ప్రముఖ నేతలు పరామర్శించారు నారాయణమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తుది శ్వాస విడిచారు విషయాన్ని తెలుసుకుని వైసిపి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి వైసీపీ మండల కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులు రెడ్డి కాలం బుజ్జి రెడ్డి కదిరి వెంకట రంగారావు వింజమూరులోని వివిధ పార్టీల నాయకులు ఆయనను కలిసి పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు

### విజిలెన్స్ అధికారుల విచారణ



**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఉదయగిరి గృహ నిర్మాణ శాఖలో పేదలకు పంపిణీ చేయాల్సిన సిమెంట్ పక్కదారి పట్టడంపై గురువారం విజయవాడ విజిలెన్స్ అధికారుల విచారణ చేపట్టారు. అందులో భాగంగా విజిలెన్స్, హౌసింగ్ అధికారులు సిమెంట్ గోదాముతోపాటు ప్రభుత్వ సిమెంట్ తో నిర్మిస్తున్న ఇంటిని, కార్యాలయంలో రికార్డులనుపరిశీలించారు. అనంతరం కార్యాలయంలో విజిలెన్స్ ఈఈ భాస్కరరావు, డీఈ చంద్రశేఖర్ రాజులు మాట్లాడుతూ పేదలకు పంపిణీ చేయాల్సిన సిమెంటు ఓ వర్కుఇన్స్పెక్టర్ తన భవన నిర్మాణానికి వినియోగిస్తున్నాడని ఫిర్యాదులు అందాయన్నారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదాముల్లో సిమెంట్ నిల్వలతోపాటు వర్కుఇన్స్పెక్టర్ ఇంటి నిర్మాణాన్ని, కార్యాలయంలో రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. పరిశీలనలో గుర్తించిన అంశాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అందజేయడం జరుగుతుందన్నారు. తదుపరి వారి ఆదేశానుసారం ఉద్యోగులపై చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ దయాకర్, ఇన్చార్జి డీఈ రామకృష్ణ ఏఈ పీరా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విజిలెన్స్ అధికారుల విచారణ

**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఉదయగిరి గృహ నిర్మాణ శాఖలో పేదలకు పంపిణీ చేయాల్సిన సిమెంట్ పక్కదారి పట్టడంపై గురువారం విజయవాడ విజిలెన్స్ అధికారుల విచారణ చేపట్టారు. అందులో భాగంగా విజిలెన్స్, హౌసింగ్ అధికారులు సిమెంట్ గోదాముతోపాటు ప్రభుత్వ సిమెంట్ తో నిర్మిస్తున్న ఇంటిని, కార్యాలయంలో రికార్డులనుపరిశీలించారు. అనంతరం కార్యాలయంలో విజిలెన్స్ ఈఈ భాస్కరరావు, డీఈ చంద్రశేఖర్ రాజులు మాట్లాడుతూ పేదలకు పంపిణీ చేయాల్సిన సిమెంటు ఓ వర్కుఇన్స్పెక్టర్ తన భవన నిర్మాణానికి వినియోగిస్తున్నాడని ఫిర్యాదులు అందాయన్నారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదాముల్లో సిమెంట్ నిల్వలతోపాటు వర్కుఇన్స్పెక్టర్ ఇంటి నిర్మాణాన్ని, కార్యాలయంలో రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. పరిశీలనలో గుర్తించిన అంశాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అందజేయడం జరుగుతుందన్నారు. తదుపరి వారి ఆదేశానుసారం ఉద్యోగులపై చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ దయాకర్, ఇన్చార్జి డీఈ రామకృష్ణ ఏఈ పీరా, సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతినగర్ గిరిజన కుటుంబాలకు రెడ్ క్రాస్ సహాయసామాగ్రి పంపిణి.



కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణం శాంతినగర్ పరిధిలో నివాసముంటున్న మిచౌంగ్ తుఫాన్ బాధిత గిరిజన కుటుంబాలకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తక్షణ సహాయసామాగ్రిని పంపిణి చేసారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా తమ గుడిసెలలో నీళ్లు చేరడంతో 9 గిరిజన కుటుంబాలవారు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లి, నీరు తగ్గడంతో తిరిగివచ్చారు. వారికి ఆర్డీఓ వి కె శీనానాయక్ ఆదేశాల మేరకు టార్పాలిన్లు మరియు సబ్బులు, పేస్టులు, నూనెలు, సానిటరీ నాప్కిన్లతో కూడిన హైజిన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ, మిచౌంగ్ తుఫాను బాధితులైన పలు కాలనీలకు గిరిజనులు ప్రభుత్వం పునరావాస కేంద్రాలకు తరలించబడ్డారని అనంతరం తమ ఇండ్లకు చేరగానే వారికి రెడ్ క్రాస్ తక్షణ సహాయసామాగ్రిని అందజేశామని అన్నారు.

తమ గుడిసెలు నీటిలో మునిగినవారు, నీరు తగ్గడంతో తిరిగివచ్చినవారికి ఈరోజు సామాగ్రిని అందజేశామన్నారు. ఈ సహాయసామాగ్రిని పంపిణి నిమిత్తం అందజేసిన రెడ్ క్రాస్ జిల్లా మరియు రాష్ట్రశాఖలకు ధన్యవాదములు తెలియజేసారు.

# కాకాణి గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లో రూ.1000 కోట్ల భూకుంభకోణం

**శాశ్వత భూహక్కు చట్టం పేరుతో భారీగా అక్రమాలు**

**2145 ఎకరాల భూములను బినామీ పేర్లతో కొట్టేసే ప్రయత్నాలు**

**జిల్లా అధికారులు ఆ భూముల లబ్ధిదారుల వివరాలను బయటపెట్టి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి**

**10 రోజుల్లో వివరాలు బయటపెట్టకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం**

**మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

నెల్లూరు,మేజర్న్యూస్:నెల్లూరు జిల్లాలో భారీ భూకుంభకోణంశాశ్వత భూహక్కు చట్టం ప్రకారం 20 ఏళ్లుగా అనుభవంలో భూములపై ఆ పేదలకే హక్కులు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది ఈ చట్టాన్ని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తన చుట్టంగా మార్చుకుని రూ.1000 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారుసర్వేపల్లి నియోజకవర్గంలో 6610 మందికి 5445 ఎకరాలు భూములకు పట్టాలు మంజూరు చేసినట్లు కాకాణి ప్రకటించారు ఈ వివరాలను మేం సమాచార హక్కు చట్టం ద్వారా కోరగా 3300 ఎకరాలను మాత్రమే పంపిణీ చేసినట్లు జాయింట్ కలెక్టర్ అధికారికంగా సమాచారమిచ్చారు అసైన్మెంటు కమిటీ చట్టం ప్రకారం ఎమ్మెల్యేలందరూ ఆమోదించాల్సివుండగా కేవలం జిల్లా మంత్రి, ఇన్ చార్జి మంత్రి, జేసీ, ఆర్డీఓ మాత్రమే సంతకాలు చేసివున్నారు

కుంభకోణాల రారాజు కాకాణి చెప్పిన ప్రకారం 5445 ఎకరాల్లో 3300 ఎకరాల పంపిణీ జరిగితే మిగిలిన 2145 ఎకరాల సంగతేంటి. ఇక్కడే భారీ కుంభకోణం జరిగింది.దశాబ్దాలుగా భూఅనుభవంలో ఉన్న పేదలకు బలవంతంగా నామమాత్రపు డబ్బులు ఇచ్చి దౌర్జన్యంగా స్వాధీనం చేసుకుంటున్నాడువందల ఎకరాల భూములకు సంబంధించి రికార్డుల్లో కాకాణి తన బినామీల పేర్లు ఎక్కిస్తున్నాడు పేదల భూములను కబ్జా చేయడం, బలవంతంగా లాక్కోవడం కాకాణి గోవర్ధన్ రెడ్డికి కొత్తకాదు ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే నెల్లూరు నగర పరిధిలోని వావిలేటిపాడులో రూ.30 కోట్ల విలువైన 4.70 ఎకరాల దళితుల భూములను చెరపట్టాడు ఏడుగురు దళితులకు సంబంధించిన ఆ భూములను విడిపించి తిరిగి వారికి ఇప్పించాం. అయినా కాకాణికి సిగ్గురాలేదు అందులో మళ్లీ 90 సెంట్ల భూమిని తాము శ్మశానానికి ఇచ్చామని చెబుతూ ఆ భూమిని దళితుల నుంచి లాక్కునే ప్రయత్నం చేస్తున్నాడు



సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి 3300 ఎకరాలు పోను మిగిలిన 2145 ఎకరాల లబ్ధిదారుల వివరాలను బయటపెట్టాలని నేను జిల్లా అధికారులను డిమాండ్ చేస్తున్నాను కాకాణి గోవర్ధన్ రెడ్డి మంత్రి అయినా, ఆయన మూతిమీద ఉన్నవి మీసాలైనా లబ్ధిదారుల జాబితా బయటపెట్టాలి మొన్న ఆ మీసాలు లేకనే వరదాపురంలో క్వార్జ్ పై నేను చేపట్టిన సత్యాగ్రహం పైకి హిజ్రాలను పంపాడు. ఆ రోజే ఆయన సంగతి బయటపడిపోయింది అసలు గ్రామసభలు పెట్టకుండా లబ్ధిదారులను ఎలా ఎంపిక చేశారు. ఆ 2145 ఎకరాలకు సంబంధించిన లబ్ధిదారులు ఎవరు వెంకటాచలం మండలం రామదాసుకండ్రిగలో అటు పోర్టు రోడ్డు, ఇటు హైవేకి మధ్య ఉన్న విలువైన భూములపైనా కాకాణి కన్నేశాడు 1972లో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన 102 ఎకరాల భూముల విషయంలో లిటిగేషన్ లేపాడు శాశ్వత భూహక్కుచట్టం ప్రకారం ఆ 102 ఎకరాల భూములను అనుభవిస్తున్న పేదలకు హక్కులు కల్పించలేదు ఇటీవల సస్పెండ్ అయిన తహసీల్దార్ ఐఎస్ ప్రసాద్ చేత అనాధీన భూమిగా రికార్డుల్లో నమోదు చేయించాడు ఇప్పుడు అధికారులతో వారిని బెదిరించి బలవంతంగా సంతకాలు చేయించుకున్నాడు ఎకరా రూ.కోటి విలువ చేసే ఆ 102 ఎకరాల భూములను తన అల్లుడికి సంబంధించి కంపెనీ పేరుతో హస్తగతం చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు

మంత్రి కాకాణి చెప్పిందల్లా అడ్డంగా చేస్తూ ప్రజలకు ద్రోహం చేయడం కొందరు అధికారులకు తగదు 2018లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 70 వేల ఎకరాల సీజేఎఫ్ఎస్ భూములను చిన్నవివాదం కూడా లేకుండా డీకేటీ పట్టాలుగా మార్చాం.ఇప్పటికే పొదలకూరు తహసీల్దార్ స్వాతిముత్యం సస్పెన్షన్ లో ఉన్నారు. ఇటీవలే ఐఎస్ ప్రసాద్ పైనా సస్పెండ్ వేటు పడింది. ఐదుగురు జైళ్లకు వెళ్లారు.

సర్వేపల్లి నియోజకవర్గంలో ఇన్ని కుంభకోణాలు జరుగుతుంటే కలెక్టర్ ఏం చేస్తున్నాడు. ఆయన ఐఏఎస్ అధికారి అనుకుంటున్నారా. లేక మంత్రి కింద కూలీ అని అనుకుంటున్నారా.మీసాలు మెలేసి ధైర్యంగా చట్టాన్ని అమలు చేయాల్సిందిపోయి కాకాణి చెప్పిందల్లా అడ్డంగా చేసేస్తుండటం బాధాకరం ఇప్పటికైనా అధికారులు స్పందించి సర్వేపల్లికి సంబంధించి మొత్తం వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. 10 రోజుల్లో మొత్తం వివరాలు బయట పెట్టకపోతే కలెక్టరేట్ ముట్టడికి వెనుకాడబోము

# చిమ్మిలి కుటుంబానికి కాకర్ల సురేష్ పరామర్శ



కొండాపురం, మేజర్ న్యూస్:: మండలంలోని గుడవళ్లూరు గ్రామంలో గురువారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ పర్యటన సాగింది. ఇటీవల మరణించిన చిమ్మిలి సరస్వతి పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైనారు . ఆమె చిత్రపటమునకు పుష్పాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షుడు పోలినేని చంద్రబాబు నాయుడు చిమ్మిలి రమేష్ టిడిపిమాజీ తెలుగు యువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసులు గంట నరసింహులు తదితరులు ఉన్నారు

## లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.





కావలి మేజర్ న్యూస్ :కావలి తుమ్మలపెంట రోడ్లు ఉన్న భవిత పాఠశాల నందు గురువారం లూయిస్ బ్రెయిలీ జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి డిఎస్పి వెంకటరమణ ఎంఈఓ 1 గోవిందయ్య ఎంఈఓ 2 వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం దాతల సహకారంతో దివ్యాంగ విద్యార్థులకు ఏర్పాటుచేసిన స్టీల్ గ్లాసులు, ప్లేట్లను అందజేశారు అనంతరం డిఎస్పి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా అందులవిద్య ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని ఆయన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుండాలని దాతలు తెలిపారు. భవితను ఆదర్శంగా తీసుకొని మరింత మంది దివ్యాంగులకు చేయూత అందించాలని ఎంఈఓ లు గోవిందయ్య , వెంకటసుబ్బయ్య తెలిపారు. హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇంతటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఘని భాషను అభినందించారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ప్రణాళిక సిబ్బందికి శిక్షణా కార్యక్రమం



వింజమూరు మేజర్ న్యూస్ వింజమూరు లోని ఐదవ ఆర్ బి కే నందు గురువారం ప్రకృతి వ్యవసాయ ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సమావేశంలో ఏపీ డి పి ఎం అడిషనల్ డిపిఎం మాలకొండయ్య మునిరత్నంలు రైతులకు మరియు వ్యవసాయ సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించారు ప్రకృతి వ్యవసాయంలో రైతులు రారాజులుగా చేయవచ్చున్నారు ఖర్చు తక్కువ నికర ఆదాయం ఎక్కువగా ఉంటుందని తెలిపారు మనిషి ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందని ఆహార పదార్థాలతోనే సాధ్యమవుతుందని తెలిపారు విష రసాయనాలు లేని 100% ప్రకృతి వ్యవసాయం ను రైతులు సాగు చేయాలన్నారు వ్యవసాయంలో అధిక రసాయనాల వాడకం తగ్గించి సేంద్రీయ మరియు సాంప్రదాయ ఎరువులు వాడాలని తెలిపారు దాని ద్వారా ఒక్క ఆవు ద్వారా 25 ఎకరాల పంటను సాగు చేయవచ్చు అని తెలిపారు ఆవు పేడ మూత్రము ఘనామృతం జీవామృతం గా మరియు విత్తన శుద్ధి చేయవచ్చని తెలిపారు మన పొలాలలో లభించే ఆకులు అలములతో చేసిన కషాయములతో భూమాత సారాన్ని పెంచి ప్రకృతి సహజమైన విధానంలో వ్యవసాయాన్ని సాగు చేయాలన్నారు ప్రతి ఒక్కరూ ప్రకృతిని దైవంగా భావించాలని పచ్చని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలన్నారు ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో నూతనంగా వస్తున్న పద్ధతులను అనుసరించి సరియైన పద్ధతిలో ప్రకృతి పద్ధతులను పాటిస్తూ తమ ఆరోగ్యాలను కాపాడుకొని పర్యావరణాన్ని కాపాడాలన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ చంద్ర ఎంప్టీ అంజన రెడ్డి ఎల్తు హజరత్ సుజాత వినోద్ మరియు ఇతర వ్యవసాయ సిబ్బంది రైతులు ఉన్నారు

# “సూర్య’ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రామిరెడ్డి





**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా సూర్య దినపత్రిక క్యాలెండర్ ను గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాలలో ఏమి జరుగుతుందో అవినీతిని మంచి పనులను వెలికి తీసే ప్రయత్నమే ఈ పత్రికల యొక్క ముఖ్య ఉద్దేశం. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా పనిచేసే ఫోర్త్ ఎస్టేట్ వారే పాత్రికేయులని తెలిపారు. నిజాన్ని నిర్భయంగా రాసి చెడును అంతరించేందుకు కృషి చేయాలని, యదార్ధంగా వార్తలు ప్రచురించి ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వానికి ఉపయోగపడే విధంగా ఉండాలని ఆయన తెలిపారు. అలాగే “సూర్య “దిన ప్రతి దిన దినము అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ వైసీపీ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి అలాగే లిట్ క్యాబ్ స్టేట్ డైరెక్టర్ పరుసుమాల్యాద్రి అలాగే చలంచర్ల సర్పంచ్ మరియు వార్డు ఇన్చార్జులు, మాజీ కౌన్సిలర్స్ వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిదవ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె సిఐటియు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలోమున్సిపల్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ, రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె ఎనిమిదవ రోజుకు చేరింది. ఈరోజు మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు నడుముకు మండలు కట్టుకొని ఆకులు తింటూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం కార్మికుల పట్ల సానుకూలంగా స్పందించాలని ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాల నుండి వారి సమస్యలు పరిష్కరించలేదని పరిష్కరించాలని సమ్మె చేస్తున్నారని ఇప్పటికైనా వారి డిమాండ్లను కార్మికులను పర్మినెంట్, డైలీ కార్మికులను ఔట్సోర్సింగ్ లో చేర్చుట, గ్రా డ్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు, 62 సంవత్సరాలు వయసు పెంపు, కనీస వేతనం 26,000, ఆప్కాస్ నుండి మినహాయించాలని తదితర డిమాండ్లతో 8 రోజులుగా సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తురక సీనయ్య, బిడదల మహేష్, ఒంగోలు రమేషు, కే ప్రభాకర్, బాబు, ఎన్ క్రాంతి కుమార్, ఎస్ ఆనందరావు, మహిళా నాయకులు చిన్నమ్మ, రాజ్యలక్ష్మి, పల్లె పాటి అనిత, కే రాజేశ్వరి, అనూరాధ, నారాయణమ్మ తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# కలిగిరి మండలంలో కాకర్ల ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ కాకర్ల సురేష్ పర్యటన



**మేజర్ న్యూస్ కలిగిరి** కలిగిరి మండలం లోని చినఅన్నలూరు గ్రామంలో మల్లిశెట్టి హాజరత్తయ్య కిడ్నీ సమస్యతో బాధపడుతూ మరణించగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ కాకర్ల సురేష్ వారి పార్థివ దేహమునకు పుష్పాంజలి ఘటించి,వారి అకాల మరణమునకు చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించడం జరిగినది. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగినద

# రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ని కలిసిన తిరువీధి.

**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న కాటూరి శ్రీనివాసరావును గురువారం మర్యాదపూర్వకంగా కావలి ఆర్యవైశ్య నాయకులు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు తిరువీధి ప్రసాద్ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు ని ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నాగచారి, వెంకయ్య మండల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# గంధం ఉత్సవానికి విరాళం అందించిన పసుపులేటి.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక వైకుంటపురం 35 వార్డులో నాగూర్ మీరా గంధం ఉత్సవం సందర్భంగా గురువారం దర్గా కమిటీ సభ్యులకు పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ చేతుల మీదగా 50వేల రూపాయలు విరాళాన్ని అందించారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ,గంధం మహోత్సవానికి కావలి పట్టణ ప్రజలు అందరూ రావాలని కోరారు. అంతేకాకుండా అడగంగానే సహాయం చేసిన పసుపులేటి కుటుంబ సభ్యులకు కూడా ధన్యవాదాలు తెలిపారు.



# మాట తప్పని నేతగా జగన్.



**విడవలూరు మేజర్ న్యూస్**ఇచ్చిన మాట ప్రకారం గా అవ్వదాతలకు 3000 రూపాయలు పెన్షన్ కానుక ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు మండల కేంద్రమైన విడవలూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గురువారం ఫంక్షన్ కానుక అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా కనిపించని పచ్చ చొక్కల నాయకులు వారి దత్తపుత్రుల నాయకులు ఇప్పుడు ప్రజల ముందుకు వచ్చి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు ఎవరు ప్రజలను మభ్యపెట్టలేరని వారు తెలివిగలరని గుర్తు చేశారు రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకునేందుకు అందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు అనంతరం ఎల్పీఎస్ కింద అర్హులైన వారికి పట్టాల పంపిణీ చేయడంతో పాటు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 250 మంది విద్యార్థులకు ట్యాబులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరు చలపతిరావు మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి నాయకులు అచ్యుత్ రెడ్డి నవీన్ కుమార్ రెడ్డి జడ్పీటీసి లక్ష్మయ్య ఎంపీపీ పవనమ్మ ఎంపీడీవో శ్రీనివాసులు అన్ని పార్టీ శాఖల అధికారులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వైసీపీ పాలనలో అభివృద్ధి శున్యం

## -మాజీ ఎమ్మెల్యే బొల్లినేని



**ఉదయగిరి మేజర్ న్యూస్.** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి పట్టణంలో గురువారంపట్టణం లోని తుఫాన్ నగర్ దేవాలల గడ్డ దిలర్భవి విధి లో ప్రజదీవెన యాత్రలో మాజీ ఎం మ్మెల్యే బొల్లినేని రామారావు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అభివృద్ధి శున్యమన్నారు. పట్టణాల్లో అధికారులు, పాలకులకు పరిశుభ్రత పట్టడంలేదని, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, రహదార లను మెరుగుపరిచేందుకు చేపట్టిన చర్యలు శూన్యమని 2024లో టీడీపీ అధికారం లోకి వస్తుందని అభివృద్ధి అంటే చూపిస్తామన్నారు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజాదీవెన యాత్ర చేపట్టి ఇంటింటికి మేనిఫెస్టో కరపత్రాలను పం పిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే ఉదయగిరి దుర్గంపైకి రోప్వే ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు. టీడీపీ హయాంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ ్యనాయుడు సహకారంతో ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు కేంద్రం నుంచి రూ.460 కోట్లు నిధులు మంజూరు టెండర్ పిలవగా అధికారంలోకి వచ్చిన వైసీపీ దానిని రివర్స్ టెండర్ పేరుతో రద్దు చేసిందన్నారు. తాము అధికారంలోకి రాగానే మళ్లీ టెండర్లు పిలిచి తాగునీటి కష్టాలు తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బయ్యన్న, టీడీపీ మాజీ ఎ యం సి చెర్మన్ మధు , నాయకులు రియాజ్, బొజ్జా నరసింహులు. నల్లిపోగు రాజా, ఓబులరెడ్డి, నరసింహా, సంధానీ, సజిల్, ముజ్జుల లక్ష్మి నారాయణ మాబాషా, శివకృష్ణ బాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.